స్థానిక దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 26, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## సింగరేణి నూతన గనుల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

- జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి బలోపేతానికి చర్యలు చేపట్టాలి
- గ్రామీణ రహదారుల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతులు అందిందించిన ఎమ్మెల్యే



2 లో..

# సింగరేణి అభివృద్ధి..

## కార్మిక సంక్షేమమే ధ్యేయం



- కేంద్ర ప్రభుత్వ అనుసంధానంతోనే విద్యుత్ ఉత్పత్తికి కృషి
- థర్మల్, సోలార్‌తో పాటు పవన్
- విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి భట్టి, తుమ్మల



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - 134 యేళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తద్వారా కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

మిగతా 2 లో....

## గుట్టు చప్పుడు కాకుండా

# గుడుంబా తయారీ స్థావరాలు

- మొబైల్ సర్వీస్ లా మారినా నాటు సారా విక్రయాలు
- కూరగాయల వ్యాపారం చాటున నాటు సారా అమ్మకాలు
- మత్తు కోసం కల్తీ మద్యం తయారీ
- కుర్చీకే పరిమితమైన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు







2 లో..

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలో గుడుంబా తయారీ స్థావరాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో నాటసార విక్రయం నిరంతరం అమ్మకాలు నిర్వహిస్తున్నారు.గుడుంబా తయారీకి నిషేధించిన పటిక, బెల్లం ఏక్కడ నుండి సరఫరా అవుతుంది.గుడుంబా తయారీ కావలసిన ముడి పదార్థాలు నిషేధించబడిన నల్ల బెల్లం, పటిక, చెట్టు బెరడులను వంటి ప్రాణానికి హాని కలిగించే వాటిని విక్రయం నిషేధించినప్పటికిని మార్కెట్లో అందుబాటులో లేకపోవడం అయినప్పటికీ వాటిని సేకరించి అటవీ ప్రదేశాలలో గోప్యంగా తయారీ స్థావరాలు ఏర్పాటు చేసుకుని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.

# బతుకు లేని చోట మసకబారుతున్న బాల్యం



2 లో..

-పౌష్టికాహార లోపం, విద్యకు దూరం -ఛిద్రమవుతున్న గొత్తికోయ బాలల జీవితాలు

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - ఛత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వలస వచ్చి బూర్గంపాడు మండలంలోని 12వలస గ్రామాలను ఏర్పాటు చేసుకొని 20 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. వలస వచ్చి గొత్తి కోయల దీనస్థితి అధ్వానంగా కనబడుతోంది.

# సింగరేణి అభివృద్ధి.. కార్మిక సంక్షేమమే ధ్యేయం







ఆదివారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన 10.50 మెగా వాట్ల సోలార్ పవర్‌ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సింగరేణిలో ఒకనాడు లక్షకు పైగా కార్మికవర్గం పనిచేసిందని ఆనాటి పరిస్థితులు అందుకు అనుగుణంగానే బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. క్రమేణా యాంత్రికరణ పెరగడంతో సింగరేణి బొగ్గు పరిశ్రమలో కూడా ఆధునాతన యంత్రాలను ఏర్పాటు చేయడంతో అందుకు ధీటుగానే ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందన్నారు. భూగర్భ గనులు తగ్గాయని, ఉపరితల బొగ్గు గనులు పెరగడం వలన నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థ అనేక ఆటుపోట్లు ఎదుర్కొందని సింగరేణి ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగ అవకాశం కూడా లభించలేదన్నారు. ఇటీవల సింగరేణి సంస్థపై జరిగిన సమీక్షా సమావేశంలో తమకు దృష్టికి వచ్చిన విధంగా 489 ఖాళీ ఉద్యోగులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 272 టెక్నికల్ ఉద్యోగుల నియామకాలకు కూడా నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో నుండి కార్మికులకు లాభాల వాటా చెల్లించడంతో పాటు సింగరేణి విస్తరించియున్న తెలంగాణలోని 12 నియోజకవర్గాల్లో డిఎంఎస్‌టి నిధుల ద్వారా అబివృద్ధి పనులు ప్రణాళిక బద్దంగా చేపట్టడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో థర్మల్



విద్యుత్, సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి కృషి చేయడం జరుగుతుందని భవిష్యత్తులో పవన్ విద్యుత్ ఉత్పత్తిని కూడా తయారు చేసేందుకు యాజమాన్యం ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే రాబోయే కాలంలో సింగరేణి సంస్థ 90 నుండి 100 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేందుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, మణుగూరు, సత్తుపల్లి ప్రాంతాల్లో బొగ్గు బావులు విస్తరించి ఉన్నాయని నల్లబంగారం గనులు ప్రారంభించిన బొగ్గుట్ట ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు నివేదికలను అందించిన విధంగా ఆయా ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గిరిజన గ్రామాలు, తండాల్లో మంచినీరు, రోడ్లు నిర్మించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి సాధించేందుకు అనుగుణంగా కేంద్ర బొగ్గు, విద్యుత్ సంస్థలతో అనుసంధానం చేసుకోవడం ద్వారా మెరుగైన విద్యుత్ ఉత్పత్తికి తోడ్పటు అందుతుందన్నారు. బొగ్గుబావుల విస్తరణ కోసం ఇప్పటికే యాజమాన్యం ప్రణాళికలు రూపొందించిందని, ఆయా ప్రణాళికల ప్రకారం నూతన బొగ్గుగనులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే అవకాశాలుంటాయన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సి అండ్ ఎండి ఎన్.బలరాం మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సింమెంటు, స్పాంజి ఐరన్, హేవి వాటర్‌ప్లాంట్, సిరమిక్స్, ఫార్మా తదితర 2000 కంపెనీల మనుగడకు అక్కడ పనిచేస్తున్న లక్షలాది మందికి ఉపాధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో సోలార్ విద్యుత్ రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా ప్లాంట్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, డాక్టర్ మట్ట రాగమయి, సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి, 3-ఇంక్లైన్ ఎంపిటిసి బోడ శారద, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనకప్రసాద్, కార్యదర్శి త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కార్యదర్శి రాజకుమార్, సిఎంఓఏఐ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీ స్థావరాలు



**-మద్యం ప్రియమైంది... మత్తు కోసం నాటు సారా కి బానిసలు.**

మద్యం దుకాణాలలో ఒక క్వార్టర్ కొనుగోలు చేయాలి కనీసం రూ 200 లు చెల్లించాల్సి వస్తుంది. 180 మిల్లీగ్రాములుకి ధర చెల్లించి సామాన్య మానవుడు మద్యం సేవించినప్పటికిని మత్తు సరిపోక మద్యం ప్రియులు అతి తక్కువ ధరకు గుడుంబా లభ్యం కావడంతో పాటు దానిని తయారీకి వివిధ రకాల ఘన పదార్థాలు, పటిక, యూరియా, వంటి వాటిని వాడి సారా తయారి చేయటం వల్ల వారికి సరైనటువంటి నిషా కలగడం నాటు సారా కి బానిస అవుతున్నారు.

**-తని ఖీలు శూన్యం.**

గ్రామాలలో ఆప్కారి అధికారులు కంటే పూర్తిగా ఆదమచినట్లుగా కనిపిస్తుంది. గతంలో నాటు సారా తయారు చేసే గ్రామాలపై దాడులు నిర్వహించడం కేసులు నమోదు చేయడంతో తయారీదారులు కనుమరుగయ్యారు. అధికారులు కుర్చీలకే పరిమితమై దాడులు నిర్వహించకపోవడంతో విచ్చలవిడిగా కల్తీ నాటు సారా జోరుగా అమ్మకాలు సాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న గుడుంబా విక్రయదారులు పేరిగిపోతున్నారంటే అధికారుల నిర్లక్ష్యంగానే కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది.

**-మొబైల్ సర్వీస్ ద్వారా నాటు సారా విక్రయం.**

గ్రామాలలో ఎవరికి అనుమానం లేకుండా సాయంత్రం వేళలో ఆకుకూరలు, కూరగాయలు అమ్ముతున్నట్లుగా విక్రయదారులు సారా ప్యాకెట్లను తయారు చేసుకుని గుడ్డు చప్పుడు కాకుండా మద్యం ప్రియులకు సరఫరా చేస్తు దీనిని వారు ప్రధా వృత్తిగా భావిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో ఎక్కడో ఒకచోట అడ్డ ఏర్పాటు చేసుకొని సాయంత్రం సమయంలో ఆ ప్రాంతంలో అమ్మకాలు నిర్వహిస్తున్నారు.

**-కుర్చీకే పరిమితమైన ఆ శాఖ అధికారులు**

మండలంలో భారీ స్థాయిలో గుడుంబా తయారీ స్థావరాలు కొనసాగుతూ ఇంత తతంగా నడుస్తున్నప్పటికీ అధికారులు తనిఖీలు దాడులు చేయకపోవడం వల్ల విచ్చలవిడిగా నాటు సారా అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా దిష్టి సాధించి దాడులు నిర్వహించి సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

# సింగరేణి నూతన గనుల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి మనుగడ, కోల్ బెల్టు ప్రాంతాల అభివృద్ధికోసం ప్రతిపాదనలో ఉన్న నూతన భూగర్భ బొగ్గుబావులను ఏర్పాటు చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. రామవరం ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్బంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాలు అందించారు. అనంతరం ప్లాంట్ ప్రారంభోత్సవ సభలో కూనంనేని మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తిలో అపార అనుభవం వున్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులు అప్పగించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని, ఇక్కడి బొగ్గు నిక్షేపాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగంగా టెండర్లు ఆహ్వానిస్తున్నారన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేసేందుకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని, అదనంగా మరో ఐదు డయాలసిస్ యంత్రాలని మంజూరి చేసేందుకు చొరవ తీసుకోవాలని, అదేవిధంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయాలనీ కోరారు. పాల్వంచ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తలెత్తుతున్న ఇబ్బందులను అధిగమించి ఎన్నికల నిర్వహను చర్యలు చేపట్టాలని, మున్సిపల్ పాలకవర్గం లేకపోవడం వల్ల అభివృద్ధికి అంతరాయం ఏర్పడుతోందని, యేండ్ల తరబడి ప్రత్యేకాధికారి పాలన వాళ్ళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాల్వంచ కేటీపీఎస్ విస్తరణ చేపట్టాలని తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యకు కొంత పరిస్కారం లభిస్తుందన్నారు. అందించిన వినతిపత్రాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ప్రణాళికా బద్దంగా కోల్ బెల్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఉన్నారు.

# బతుకు లేని చోట మసకబారుతున్న బాల్యం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తోటి చిన్నపిల్లలంతా అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం తిని ఆడుకుంటుంటే గొత్తికోయల పిల్లలు మాత్రం వాటికి దూరంగా చాలీచాలని ఆహారంతో అలమటిస్తున్నారు. బడిఈడు పిల్లలందరూ బడిలోనే గడపాలనే నియమం గొత్తికోయల పిల్లలకు వర్తించదని చెప్పవచ్చు. ఆరేడు సంవత్సరాల పైబడిన పిల్లలంతా తల్లిదండ్రులతో పాటు కూలిపనులకు వెళ్ల వలసివస్తోంది. మిర్చి చేలలో చిన్నపిల్లలను కూలీలుగా నియమించుకొని అరకొర వేతనం ఇస్తూ కొందరు భూస్వాములు వారిని మోసం చేస్తున్నారు. మిర్చి ఘాటుతో కళ్లు, ఒళ్లు మంటెత్తుతున్నా. గత్యంతరం లేని పరిస్థితుల్లో అతి కష్టమైన ఆ పనిని చిన్న పిల్లలు చేస్తున్నారు. బూర్గంపాడు ప్రాంతంలో మిర్చి బస్తాలు తొక్కడం వంటి పనులను బలమైన పురుషులతో మాత్రమే చేయిస్తారు. బస్తాలో దూరి చుట్టూ ఎండుమిర్చి వేస్తుంటే వాటిని తొక్కటం అతి కష్టమైన పని. ఈ పనిని కూడా పదిహేను సంవత్సరాల లోపు వయస్సుగల గొత్తి కోయల బాలబాలికలతో చేయించడం పలుప్రాంతాల్లో కనిపిస్తోంది. దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లో సల్వాజుడుం, పారా మిలిటరీ బలగాలు, మావోయిస్టులు గ్రామాలపై దాడి చేయడంతో అడవులను, సారవంతమైన భూములను వదిలి పెద్దసంఖ్యలో గొత్తికోయలు వలస వచ్చారు. వలస వచ్చిన వారిలో 200 కుటుంబాలు అడవి ప్రాంతంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని కూలి చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఈ కుటుంబాలలో 150 మంది పిల్లలున్నారు. అటవీ ప్రాంతంలో మంచినీరు కూడా లేక పోవడంతో ఇసుకపాయల్లో నీటి చెలమలు తీసుకొని కొద్దిగా వచ్చే నీటిని తాగడానికి ఉపయోగించుకుంటున్నారు. కిలోమీటర్ల దూరం ప్రయాణించి కాలవలు, చెరువుల వద్ద వద్దకు వెళ్లి వారానికొకసారి స్నానాలు చేస్తున్నారు. మిర్చి పంట సీజన్ కూడా అయిపోవడంతో కూలిపనులు కూడా దొరక్కపోతే ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. తాము వలస వచ్చిన సొంతగ్రామాలకు వెళ్లలేక, ఇప్పుడున్న భూభాగంలో కనీస సౌకర్యాలు కానీ, జీవించ డానికి కూలిపనులు కానీ దొరకని పరిస్థితుల్లో ప్రశ్నార్థకంగా కాలం గడుపుతున్నారు. గొత్తికోయల పిల్లలు అస్వస్థతకు గురైనా వైద్యశాలలకు తీసుకెళ్లే అవకాశం లేకపోవడంతో ఆకు పసర్లతో వైద్యం చేస్తూ కాలం గడుపుతున్నారు. నిర్ణీత సమయంలో వేయాల్సిన వ్యాక్సిన్ కానీ, మందులు కానీ వారికి వేయలేకపోతున్నారు. గతంలో వలస వచ్చి శాశ్వత ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న 12 గొత్తికోయల గ్రామాల్లో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఇక తాత్కాలిక వలసలు వచ్చిన వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వలస వచ్చిన గొత్తికోయలను పరాయివారుగా చూడడం కూడా వారికి బాధ కలిగిస్తోంది. కనీసం మానవతా హృదయంతో గొత్తి కోయలను ఆదుకోకపోగా వారిని ద్వితీయశ్రేణి పౌరులుగా చూడడంతో ఆ ప్రభావం వారి పిల్లలపై పడుతోంది. తినడానికి తిండి, కట్టు కోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కూడా లేని గొత్తికోయలు దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు వచ్చి ఓట్లు వేయించుకునేందుకు గోత్తే కాయలకు ఎన్నో మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గెలుపొందిన తర్వాత మా గ్రామాలను పట్టించుకున్న నాథుడే లేడని వాపోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ ఈ గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయని ఆ గ్రామాల పరిస్థితి చూస్తే తెలుస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా మాతలరాతలు మారటం లేదని చర్చించుకుంటున్నారు. ఇకనైనా ప్రజాప్రతితులు అధికారులు స్పందించి ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని గోత్త కోయ గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపంతో విద్యార్థులపై దాడులు

**-బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రమణ**



బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్) – ప్రభుత్వ కళాశాల ఆవరణలో విద్యార్థిపై దాడి చేసిన వ్యక్తిపై నేటికీ పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ప్రిన్సిపాల్ కాలయాపన చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల పర్యవేక్షణ లోపం కారణంగానే కళాశాల ఆవరణలో విద్యార్థులపై దాడి ఘటన జరిగిందన్నారు. ఈ దాడి ఘటన జరిగి దాదాపు పది రోజులు కావొస్తున్న కళాశాల ప్రిన్సిపల్ పోలీస్ లకు ఎందుకు ఫిర్యాదు చేయలేదంటూ సూటిగా ప్రశ్నించారు. ఇంత పెద్ద ఘటన కళాశాల ఆవరణలో జరిగితే చూసి చూడనట్లు వ్యవహరించడం ఏంటని, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో భయం లేకుండా విద్యాభ్యాసం చేస్తున్నారని దీనికి విఘాతం ఎవరు కలిగించిన చూస్తూ ఊరుకోబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఇటువంటి విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోకపోయినట్లయితే రానున్న రోజులలో మరిన్ని దాడులు జరిగే అవకాశం లేకపోలేదు అన్నారు. భవిష్యత్తులో కళాశాలలోని విద్యార్థినులపై కూడా ఏదైనా అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం అవకాశం లేకుండా అప్రమత్తం కావలసిన అవసరం ఉందని కళాశాల యాజమాన్యానికి సూచించారు. కళాశాల పని వేళలో కళాశాల అధ్యాపకులు మహిళా అధ్యాపకులపై కొందరు వ్యక్తులు వివిధ సంఘటనలలో పరుష పదాలు వాడుతూ దురుసుగా వ్యవహరించడం గ్రామంలో చర్చ జరుగుతోందని తెలియజేశారు. కళాశాల నిర్వహణ సమయాలలో కళాశాల ఆవరణలోకి ఇతరులను అనుమతించకుడదని, అదేవిధంగా విద్యార్థిని- విద్యార్థులను కళాశాల బయటకు పోనివ్వకుండా రక్షణ కల్పిస్తూ పర్యవేక్షించాల్సిన బాధ్యత కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లా అధికారులు కలెక్టర్, డివిఇఓ లకు ఫిర్యాదు ఇస్తామని హెచ్చరించారు.

## పలు శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో జరిగిన ఏలూరు వారి పెళ్లి వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటిఆశీర్వదించారు. అనంతరం అక్కడనుండి ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో నివాసం ఉంటున్న కాసర్ల సాంబయ్య దశదినకర్మలకుహాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. పట్టణంలోని హరి హర క్షేత్రం పక్కనగల లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ అధినేత స్రవంతి తండ్రి దశదిన కర్మలకు హాజరై ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడినుండి సింగరేణి మండలంలోని తోడుతులగూడెంలో జక్కుల వెంకటేశ్వర్లు దశదిన కర్మలకు హాజరైన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దల్ సింగ్, సుదర్శన్ కోరి, లక్కినేని సురేందర్,ఆరవ పల్లి రాధాకృష్ణ, నామ సుధాకర్, వెంకటస్వామి, పత్తి శ్రీనివాస్, బియ్యం కొట్టు జగన్నాథం,మహేందర్, 21 సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరలి రండి- నాయిని రాజు




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మండలం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా బుక్కుల సమావేశం ఆదివారం రొంపేడు సెంటర్లో జరిగింది. పార్టీ జిల్లా నాయకులు నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐఎం ఎల్ ఆర్ఐ, సిపిఐఎంఎల్ ప్రజాపంథ ఈమూడు పార్టీలు ఐక్యత మహాసభ సందర్భంగా మార్చి 3న ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దేశంలో విప్లవం విజయవంతంకోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరచిపోయి మరొకసారి ఎన్నికల్లో గెలవడం కోసం రాముడి పేరుతో మరొకసారి గద్దనెక్కడం కోసం ప్రతిపక్ష పార్టీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా విప్లవ పార్టీల ఐక్యత చారిత్రక అవసరమని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసి అజ్మీర బిచ్చు, పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, వై సావిత్రి, వాంకుడోత్ అజయ్, ఇల్లందు మండల కార్యదర్శి పూణేంకుమార్, గుండాల మండల కార్యదర్శి కోరం శాంతయ్య, ఆవుల కిరణ్, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, బోర్ర వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 17 జీఓ కు సబ్ కమిటీ ఏర్పాటు

**-హర్షం వ్యక్తం చేసిన లాల్ మహమ్మద్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్) -గత ప్రభుత్వం 2018 లో అనాలోచిత నిర్ణయాలతో అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల మరణానికి కారణమైన వారి కుటుంబాలను అనేక ఇబ్బందులు పాలు చేసిన జీఓ యే 317 అని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఎండి.లాల్ మహమ్మద్ పేర్కొన్నారు. ఈ జీఓ వలన భార్య ఒక జిల్లాలో, భర్త మరొక జిల్లాలో పనిచేయడమైనది. దీని వలన వారి కుటుంబాల బాధలు వర్ణనాతీతమన్నారు. ఈ 317 జీఓ పై మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లాల్ మహమ్మద్, కే.హెచ్.జవహర్ బాబు, రత్నాకర్,కె.మంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్, పెండింగ్ బిల్స్, డీఏ లు ఇవ్వాలని వారు కోరారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో 'బ్రిలియంట్' విద్యార్థుల ప్రతిభ





బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మండలస్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో సారపాక బ్రిలియంట్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎస్ఆర్ ఆదివారం తెలిపారు. పాఠశాలకు చెందిన కె.నవనీత్, కె.సతీష్ గౌడ్ మండల స్థాయిలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీకి అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించి జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అలాగే 10వ తరగతి పరీక్షల్లో పట్టుదలతో చదివి ప్రథమస్థానం నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు కలక్టరేట్ లో ప్రజావాణి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

## కోడి శ్రీరాములుకు జోహార్లర్పిస్తూ బొంబాయి తండలో ప్రదర్శన

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు కోడి శ్రీరాములుకు జోహార్లర్పిస్తూ ఆదివారం ఇల్లందు మండలం బొంబాయి తండలో సంతాప ప్రదర్శన, సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి పాల్గొని మాట్లాడుతూ విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో కోడి శ్రీరాములు పాత్ర చెప్పుకోదగినదని అన్నారు.ఫిబ్రవరి 29న మాణిక్యారంలో జరుగు కోడి శ్రీరాములు స్మారక స్తూపావిష్కరణ, సంతాప బహిరంగ సభకు కళాకారులు, ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి దారావత్ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తారాచంద్,లచ్చు, కిషన్,లక్ష్మణ్, సామ్య, బాలాజీ,అరుణోదయ జిల్లా నాయకులు భూక్య బిక్షం, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు భూక్య శ్యామ్, నాయకులు సుందర్, రమేష్,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**- సమాజ సేవలో ముందు ఉండాలి**
**- సేవే మా లక్ష్యం - సేవే మా ఆశయం**
**- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ .**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ప్రస్తుత సమాజంలో ఆర్య వైశ్యులు అభివృద్ధి సాధించాలంటే రాజకీయాలలో చైతన్యవంతులు కావాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు కోదుమూరి దయాకర్ అన్నారు . ఆదివారం స్థానిక ఆర్యవైశ్య మండల పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఆర్యవైశ్యుల కృషి కీలకమైన పాత్ర పోషిస్తుందని , కుల మతాలకు , వర్గ విభేదాలకు అతీతంగా నిరుపేద ప్రజలకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ సమాజ సేవలు అందించడం ఒక్కవైశ్య జాతికే ఆ ఘనత దక్కిందన్నారు . సమాజ సేవలో ఆర్యవైశ్యులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి పోవడం దురదృష్టకరమన్నారు. అనేక రూపాంతరాలు చెందిన ప్రస్తుత సమాజంలో ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు . రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల పట్ల చిన్నచూపు చూడటం వల్ల రాజకీయాల్లో ఎదగలేకపోయారన్నార . భవిష్యత్తులో రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేశారు . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఆర్య వైశ్యులు తమ వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ బలోపేతానికి , గెలుపుకు ఎనలేని కృషి చేసిన కల్వ సుజాత కు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఆదరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవిని ఆమెకు కేటాయించి సముచిత న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని సుదీర్ఘంగా , నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ పార్టీ ఉనికికి , బలోపేతానికి కృషి చేసి పార్టీలో కొనసాగుతున్న ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులు కేటాయించి న్యాయం చేయాలని వారు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కోదుమూరి కోటేశ్వరరావు , ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గౌరీశెట్టి కృష్ణ, నాళ్ళ భాను ప్రకాష్ , రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యత కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ, ఆస్టర్ ఆసుపత్రి ద్వారా ఉచిత ఆరోగ్య సేవలు

**-రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి**




బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం పేరుతో రోటరీ, ఆస్టర్ గ్రూప్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవలు నిర్వహిస్తున్నట్లు రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆస్టర్ గ్రూప్ హాస్పటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ దేవానందు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం రెవెన్యూ జిల్లాల్లో 4500 మంది రోటరీ సభ్యులు, 112 క్లబ్ల ద్వారా విస్తరించబడిన రోటరీ క్లబ్ సంస్థ సహకారంతో ఆస్టర్ హెల్త్కేర్ యూనిట్ బాధ్యులు ఇక్కడ ఈ సేవలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 8వేల మందికి పరీక్షలు చేసి ఆరోగ్య శ్రేయస్సు నిర్ధారించి తగిన మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దశలవారీగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రాథమిక దశలో ఆస్టర్, రోటరీక్లబ్ సహకారంతో రెడ్డిపాలెం పంచాయతీలో అన్ని కాలనీలకు చెందిన వారిని స్థానిక వాలంటీర్ల సహకారంతో వారం వారం సర్వేల ద్వారా గుర్తించి నెలవారీ సాధారణ వైద్యశిబిరాల ద్వారా ప్రాథమిక డేటా సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన డేటా ప్రకారం 100శాతం జబ్బులను గుర్తించి ట్రీట్మెంట్ ప్లాన్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో నాసిరకం రోడ్ల నిర్మాణం

**- రూ 50 లక్షల నిధులతో నాసిరకం పనులు.**
**-క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలి.**
**-విచారణ జరిగేవరకు బిల్లులు నిలుపుదల చేయాలి.**
**-అఖిలపక్ష నాయకులు డిమాండ్.**





అశ్వాపురం. సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డిఎఫ్, నిధుల్లో భాగంగా అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి రోడ్లు గ్రావెల్ రోడ్లు నిర్మాణం పేరుతో సుమారు రూ 50 లక్షల నాసిరకం పనులు నిర్మాణం చేసి సదర్ గుత్తేదారులు చేతులు దులుపుకున్నట్లు తెలిపారు. మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 24 సీసీ రోడ్లు, 8 గ్రావెల్ రోడ్లు కి నిధులు మంజూరు కాగా, గ్రావెల్ రోడ్లు గత సంవత్సరం నిర్మాణం పూర్తి చేసినట్లు గ్రావెల్ పోయకుండానే, సుమారు 8 సీసీ రోడ్లు నాణ్యత లోపాలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టి అధికారులతో లాలూచీపడి అధికార పార్టీ నాయకులు యం.బి. రికార్డ్ చేయించుకున్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసిన తర్వాతనే బిల్లులు మంజూరు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేసారు. గ్రామ పంచాయతీ పరిధిలో నాణ్యత లోపాలతో గ్రావెల్ రోడ్లు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి అక్రమాలకు పాల్పడినఅట్టి పనులను క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించాలని, అప్పటివరకు రికార్డ్ అయినటువంటి బిల్లులను నిలుపుదల చేయాలని ఈ విషయంపై జిల్లా జిల్లా కలెక్టర్ కి , సంబంధిత అధికారులకుఅఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో లికిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని అఖిలపక్ష నాయకుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి సంపత్, నాయకులు రాగం,మల్లయ్య, తూము పెద్ద రాఘవులు, సురకంటి వెంకటరమణ రెడ్డి, స్వర్గం బాల నరసయ్య, దండి రాములు, మానాది వెంకన్న, సైదులు, వేల్పుల నారాయణ, దేపంగి వెంకటరమణ, కమటంసురేష్, దంతాల జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుగువారాన్ని ఘనంగా జరుపుకున్న సమ్మక్క- సారలమ్మ భక్తులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-అనాదిగా వస్తున్న సాంప్రదాయాలకు అనుగుణంగా ఎంతో భక్తి శ్రద్ధలతో సమ్మక్క - సారలమ్మ గద్దెల దగ్గర మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు ఆదివారం తిరుగువారాన్ని ఘనంగా జరుపుకున్నారు. వనదేవతల గద్దెల వద్ద తాము మొక్కుకున్న విధంగా నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి క్షేమంగా ఇంటికి చేరిన సందర్భంగా మూడో రోజు నుండి తిరుగువారాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా సమీప బంధు, మిత్రులను భోజనానికి ఆహ్వానించడం, అనంతరం వారికి పసుపు కుంకుమలతో కూడిన బంగారాన్ని పంచిపెట్టడం, వాయినాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది. నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గంలోని అశేష సమ్మక్క భక్తులు తమ ఇళ్లలో ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా చివరిసారిగా వనదేవతలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం భక్తుల్లో అధికంగా ఉంటుంది. కనుక మళ్లీ రెండేళ్ల తర్వాత రాబోవు సమ్మక్క - సారలమ్మ జాతరకు గద్దెల దగ్గరకు వచ్చి మళ్లీ మొక్కులు చెల్లించుకుంటామని ఇప్పటి నుండే భక్తులు అమ్మవార్లను పూజిస్తుంటారు.



# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోండి

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత గల పట్టభద్రులు తొలుత ఓటు ను నమోదు చేసుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టభద్రుల ఓట్ల నమోదు ఇంచార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఏక్తా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం ,వరంగల్ ,నల్గొండ జిల్లాల పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకొవాదానికి మార్చి 14వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకుంటే పట్టబద్ధుల సమస్యలు తీరవని, ప్రతిపక్షంలో ఉండే అభ్యర్థిని ఎన్నుకుంటే ప్రశ్నించే గొంతుకగా తమ గురుతర బాధ్యతను నిర్వహిస్తారని వారన్నారు. మేధావులు మౌనం పాటిస్తే అది అనేక అనర్ధాలకు దారితీస్తుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో నాలుగు లక్షల ఇరవై ఏడు వేల ఓటర్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ అధికారికంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జే కే శ్రీను, చీమల సుజాత, వాంకుడోత్ తార, కడకంచి పద్మ, కటకం పద్మావతి, ఆజామ్, జిల్లా సహకార బ్యాంక్ ఇల్లందు బ్రాంచి చైర్మన్ కోటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ నీలం రాజశేఖర్, ఎంపీపీ మాజీ వైస్ ప్రెసిడెంట్ దాస్యం ప్రమోద్ కుమార్, మునాఫ్, చాంద్ పాషా,సామల రవితేజ తదితరులు ఉన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ శాఖ జి.గణేష్**








ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల "వీడ్కోలు వేడుక" పిల్లల నృత్యాలు, ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశిస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జి.గణేష్ అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ శాఖ , రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు , శ్రీమతి కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో జి.గణేష్ అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ శాఖ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావిసమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను, క్రమశిక్షణ, సాంకేతికత, సృజనాత్మకత, పఠనాసక్తి, శారీరక, మానసిక నైపుణ్యాల విషయంలో రాజీ పడకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో ఎక్కువ 10 జి.పి.ఎ.లు సాధించాలంటూ ఆశిస్సులు అందించారు.స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు "వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ 10వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటూ చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిచారు. విద్యార్థులు నిబద్ధత, శ్రవణం అభ్యసనం, వైఖరి, అవగాహన, చిత్తశుద్ధి ఉత్సాహం వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ మంచి మార్కులతో అందరూ 10వ తరగతిలో మంచి జి.పి.ఎ.లను సాధించాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# అకాడమీ ఛైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల మండల నాయకులు హర్షం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 25)తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా టి యూడబ్ల్యూజే( ఐజేయు )నేషనల్ కమిటీ సభ్యులు కే శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించడం పట్ల కారేపల్లి మండల టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి హ యంలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వంతో సంప్రదించి అర్హులైన వారికి ఇళ్లు ,ఇళ్ల స్థలాలు అందజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ,ముక్కా వెంకటేశ్వర్లు,కొత్తూరు శ్రీనివాస్,తేళ్ళ శ్రీనివాస్ రావు,చిన్ని ప్రవీణు,జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు 50 వేలు అందజేత




**వైరాసూర్యమేజర్ న్యూస్:** జిల్లా లయన్స్ క్లబ్ లో జరిగే సేవా కార్యక్రమాలు నిమిత్తం వైస్ డిస్టిక్ గవర్నర్ టూ నంబూరు మధు 50వేల రూపాయలు జిల్లా గవర్నర్ సిహెచ్ వీ శివప్రసాద్ కు మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా అందజేసినారు ఆదివారము ఖమ్మం హెూటల్ కావేరి లో జరిగిన జిల్లా క్యాబినెట్ మీటింగ్ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వైరాలో జరిగే సేవా కార్యక్రమాలు మరియు జిల్లాలో జరిగే సేవా కార్యక్రమాలకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని వీడీజీ- టూ నంబూరు మధు తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం చేసిన 465 సేవా కార్యక్రమాలు నిమిత్తం ఇంటర్నేషనల్ స్థాయిలో క్లబ్ ఎక్సలెన్సీ అవార్డును మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు అందుకున్నారు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం క్లబ్బులోని లయన్స్ సభ్యులందరూ నాకు అన్ని విధాలుగా సహకరించడంతో నేను అవార్డు అందుకోవటం అయిందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్రావు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, గాట్ అంబాసిడర్స్ మరియు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, నూకల వాసు, మిట్టపల్లి సత్యంబాబు, వై బుచ్చి రామారావు,కాటేపల్లి రామకృష్ణ, జి రామకృష్ణ, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసినారు.

# నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలకల,ఎంపిటిసి కట్టేకోల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో మండలంలోని బోదులబండ ఎంపీటీసీ కట్టేకోల సుధాకర్, ఆరెగూడెం గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలకల భూషయ్య బరిలో ఉన్నారు. రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన సుధాకర్ పార్టీ లో వివాద రహితుడు గా సౌమ్యుడిగా మంచి గుర్తింపు పొందారు. బొదులబండ సర్పంచ్ గా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో పరాజయం పొందారు. కానీ ప్రజాసేవలో రాజీ పడకుండా సేవలు అందించేందుకు తిరిగి ఎంపీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఆరెగూడెం గ్రామ నివాసి చిలకల భూషయ్య గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న వ్యక్తిగా మంచి పేరు ను సంపాదించారు. ఈ ఇద్దరు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి కమిటీమెంట్ తో పనిచేస్తున్న కుటుంబాలు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండే కుటుంబాలుగా పేరు పొందారు. నూతన మార్కెట్ పాలకవర్గంలో చైర్మన్ లుగా తమకు అవకాశం ఇవ్వాలని తన అనుచరులు డిమాండ్ చేస్తున్నారు. పదేళ్లపాటు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా కాంగ్రెస్ కు అండగా నిలబడ్డారు. పార్టీ బలోపతానికి కృషి చేశారు. కావున నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కి అర్హులుగా ఉన్నట్లు వెల్లడించారు. పార్టీ అధిష్టానంతో పాటు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఎవరు పేర్లు పరిశీలించిన వారి మాటకు కట్టుబడి ఉంటామని చిలకల భూషయ్య,కట్టెకొల సుధాకర్ వెల్లడించినట్లు తెలుస్తుంది. నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో నిలిచిన సుధాకర్,చిలకల భూషయ్య పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అధిష్టానం ఎవరి పట్ల మొగ్గు చూపుతుందో చూడాలి మరి.

# కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అంజనిని కృష్ణ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో నివాస ఉంటున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు జెర్రిపోతుల అంజని ని హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో లోక్ సభ ఎన్నికల సమావేశం అనంతరం తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించిన జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అలివేరు. ఈ లోకసభ ఎన్నికల సమావేశం తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్చార్జ్ కృష్ణ అలివేరు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జెర్రిపోతుల అంజని ని అభినందించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించాలని కోరారు.

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (25) :** మండల పరిధి లక్ష్మీపురం ( రాళ్ల బంజర ) గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ ధనేకుల జయమ్మ దశ దిన కర్మ కు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కర్మకాండలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి వారి కుమారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులైన నాగేశ్వరరావు ( నాగయ్య) సుబ్బారావు లను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో వారి వెంట మండల జెడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, పార్టీ మండల నాయకులు లక్కినేని రఘు, మేకల కృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, జిల్లా మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, యువజన శాఖ మండల అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరంగం మందపాటి. మాధవ రెడ్డి, కళ్యాణపు గోపాలరావు, బానోతు ప్రసాద్, భూక్య. రవీంద్ర, భూక్య శివ, సొసైటీ డైరెక్టర్ కోటిరెడ్డి, బానోతు కృష్ణ ( పొట్టి ), సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, నాగిరెడ్డి, రామిరెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నీలాద్రి ఆలయ ధర్మకర్తగా  బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్



### ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు

### తెలిపిన గౌడ సామాజిక వర్గం

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–సత్తుపల్లి నియోజకవర్గం లోని పచ్చని అటవీ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువైన పరమశివుని అత్యంత మహిమాన్వితమైన నీలాద్రి దేవస్థానం నూతన పాలకవర్గం ధర్మకర్తగా తల్లాడ పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకులు బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ ను నియమించినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ పేరును నీలాద్రి ఆలయం నూతన పాలకవర్గం ధర్మకర్తగా సిఫార్సు చేస్తూ ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ఈ ఏడాది మార్చి 8వ తేదీన జరిగే మహాశివరాత్రి జాతరలోపు అధికారికంగా నియామకపు ఉత్తర్వులు విడుదల కానున్నాయి. బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ మండలంలోని గౌడ సామాజిక వర్గ ప్రజలను చైతన్య పరచడంతో పాటు, అన్ని సామాజిక వర్గాల ప్రజలతో ఆయనకు సత్స సంబంధాలు ఉన్నాయి. స్థానిక అసెంబ్లీ ఎన్నికలలోఎమ్మెల్యేగా మట్టా రాగమయి విజయం కోసం తల్లాడ మండలం నుండి కీలక భూమిక పోషించిన రామ లక్ష్మణ్ గౌడ్ సేవలకు గుర్తింపుగా, ఆధ్యాత్మిక భక్తి భావం కలిగిన ఆయనను ఎమ్మెల్యే మట్టా రాగమయి నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ గానియమించినట్లు సమాచారం. కొద్ది రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు విడుదల కానున్న నేపథ్యంలో ప్రముఖ



పుణ్యక్షేత్రం నీలాద్రి దేవస్థానం పాలకవర్గం ధర్మకర్తగా సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు గౌడ సామాజిక వర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన గౌడ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కా సత్యనారాయణ గౌడ్, అనుమాల కృష్ణ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు గౌడ్, మొక్కా కృష్ణ అర్జున్ గౌడ్, గుండ్ల పెద్ద వెంకట్ గౌడ్, మొక్కా బసవయ్య గౌడ్, బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్, కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రామారావు గౌడ్ తదితరులు బేతపల్లి గంగారం గ్రామంలో డాక్టర్ మట్టా దయానందును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరుణంలో నీలాద్రి దేవస్థానం నూతనపాలక మండలి ధర్మకర్తగా నియమితులవుతున్న బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ ను మట్టా దయానంద్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జక్కుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పలువురు నివాళి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి, ఫిబ్రవరి 25) సింగరేణి మండల పరిధిలోని తొడితలగూడెం గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమాలు ఆదివారం జరిగాయి. సింగరేణి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ బాబాయ్ జక్కుల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి స్వగ్రామంలో దశ దిన కార్యక్రమలు జరిగాయి. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, జక్కుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, లాయర్ సత్యనారాయణ, నాగిరెడ్డి, నామ సుధాకర్, రామచందర్, సింగరేణి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమా శంకర్, బండారి మోహన్రావు, ఎట్టి బాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ కు ఎక్సలెన్సీ అవార్డు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**

వైరా లయన్స్ క్లబ్ కు ఎక్సలెన్సీ అవార్డు లభించింది గత సంవత్సరం 465 సేవా కార్యక్రమాలకు మీల్స్ ఆన్ వీల్స్ పర్మినెంట్ ప్రాజెక్టులకు ఈ అవార్డు లభించింది. జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాప మురళీకృష్ణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్రావు చేతుల మీదుగా ఆదివారము ఖమ్మం లో జరిగిన మూడో క్యాబినెట్ సమావేశంలో చింతోజు నాగేశ్వరరావుకు అందజేశారు ఎక్సలెన్స్ అవార్డు అందుకోవటం పట్ల పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా లయన్స్ క్లబ్ లో జరిగే సేవా కార్యక్రమాలు నిమిత్తం వైస్ డిస్టిక్ గవర్నర్ %××% నంబూరు మధు 50వేల రూపాయలు జిల్లా గవర్నర్ సీహెచ్ వీ. శివప్రసాద్



కు మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు హోటల్ కావేరి లో జరిగిన జిల్లా క్యాబినెట్ మీటింగ్ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వైరాలో జరిగే సేవా కార్యక్రమాలు మరియు జిల్లాలో జరిగే సేవా కార్యక్రమాలకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని వీడీజీ–టూ–నంబూరు మధు తెలిపారు. ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల ఆయన అభినందించారు. చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం క్లబ్బులోని లయన్స్ సభ్యులందరూ నాకు అన్ని విధాలుగా సహకరించడంతో నేను అవార్డు క్లబ్ ద్వారా అందుకోవడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. పర్మినెంట్ ప్రాజెక్టులు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలకు గాను ఎక్సలెన్సీ అవార్డు క్లబ్ ద్వారా అందుకున్న నాగేశ్వరరావును పలువురు అభినందనలు తెలియజేశారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు గాట్ అంబాసిడర్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత నూకల ప్రసాద్ రావు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావ సెక్రటరీ అబ్బురి రమేష్ ట్రెజరర్ చింతలపుడి వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు వై బుచ్చి రామారావు కాటేపల్లి రామకృష మిట్టపల్లి నాగేశ్వరరావు రాయపూడి వెంకటేష్ నాళ్ళ నాగేశ్వరరావు పులికృష్ణార్జునరావు మాదినేని దుర్గాప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి పెరుమాళ్ళ కృష్ణమూర్తి తదితరులు అభినందనలు తెలియజేసినారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

### పెండింగ్ డి.ఎ లను విడుదల చేయాలి

### ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలి..టీఎస్ యుటిఎఫ్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 25) మండలంలోని ఆదివారం టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం విలేకరుల సమావేశంలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బి.మంగీలాల్ డిమాండ్ చేశారు. ఆదివారం కెవి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టదాయకంగా ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉత్తర్వులు ఇవ్వాలని, పిఎఫ్ఆర్డిఏ బిల్లు రద్దు చేసి దేశవ్యాప్తంగా పాత పెన్షన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మూడు డి.ఎ (కరవుభత్యం)లను వెంటనే విడుదల చేయాలని, మెరుగైన పిఆర్సి అమలు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్ టిల మినిమం టై స్కేల్ ఇవ్వాలని, వారి సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని, సర్వ శిక్ష ,కేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెండు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, వీరందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, నిలిచిపోయిన పదోన్నతులు ,బదిలీలు పూర్తిచేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని, భోజన రేట్లు పెంచి, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317 జీవో అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డిఎస్సీ నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు బి.సూర్య ,యం,నాగేశ్వరరావు, ఆర్ నాగలక్ష్మీ, శిరీష , పి.రామారావు, హెచ్ భాస్కర్, యన్.రామకృష్ణ కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ సభకు హాజరైన మండల నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 25)తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి సింగరేణి మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు హాజరైనారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లో జరిగిన మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి కారేపల్లి మండల నాయకులు పాల్గొని మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరెక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు బానోత్ రామ్మూర్తి, మేదరి వీర ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

**- క్రీడా పోటీలతో స్నేహభావం:తుంబూరు దయాకర్ రెడ్డి**





ఖమ్మం సూర్య బ్యూరో స్థానిక కరుణగిరి సమీపంలోని మైదానంలో రెండు వారాలుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ స్థాయి పీ ఎస్ ఆర్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగియగా..విజేతలకు బహుమతులను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రదానం చేశారు. హోరాహోరీ గా సాగిన ఫైనల్ మ్యాచ్ లో పెద్ద తండా జట్టు ఈ టోర్నీ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతిని పీ ఎస్ ఆర్ కరుణగిరి జట్టు దక్కించుకుంది. ఇక మూడో స్థానంలో సాయి నగర్ వికలాంగుల కాలనీ నిలవగా..ఈ జట్ల క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన వారికి కూడా శీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ..

తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..

ఇలాంటి పోటీల ద్వారా మంచి స్నేహ భావం ఏర్పడుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కాస్త సమయం క్రీడలకు వెచ్చిస్తే మానసిక ఉల్లాసం తో పాటు క్రీడా స్ఫూర్తి అలవడుతుందని అన్నారు. పీ ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీకి మంచి స్పందన వచ్చిందని, ఎక్కువ సంఖ్యలో జట్లు తరలిరావడం హర్షణీయం అని అన్నారు.

**ఏనుగు మహేష్ కు అభినందన..**

ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏనుగు మహేష్ ఈ పోటీలను విజయవంతం చేశారని తుంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు. మహేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పోటీలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, చావా శివరామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భుజంగ రెడ్డి, బానోతు హరినాయక్, మద్ది వీరారెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్, కొర్లకుంట శీనయ్య, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొండం రామస్వామి పాల్గొన్నారు.

# డిసిఈబి కి కుర్చీలు అందజేత



ఖమ్మం , సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 25 ఖమ్మంలోని జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ కుర్చీలు అందించింది.డీసిఈబి కార్యాలయంలో అరకొర వసతులతో జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహణ చేస్తున్న పరిస్థితి గమనించిన పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య కార్యాలయానికి 20 కుర్చీలు కార్యదర్శి నారాయణ కు అందజేసారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి ,పరిశ లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

# భూక్యా హేమ్లాకి ఘన నివాళి

**సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (25) :** మండల పరిధి హనుమ తండ గ్రామంలో భూక్య హేమ్లా రాము గార్ల భూక్య సువ్వాలి అమ్మ. ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ సస్మ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి , మృతురాలి చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ (బాబ) బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెప రామారావు ,డాక్టర్ లక్కినేని రఘు, డి సి సి బి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కల్లూరు సొసైటీ అధ్యక్షులు బో బోలు లక్ష్మణరావు , మండల యువజన సంఘం అధ్యక్షులు పెడగంటి రామకృష్ణ , వెంకటేశ్వరరావు , మేకల కృష్ణ జరపల రాములు బానోతు కృష్ణ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మహిళల త్రిశూలం దీక్ష








ఖమ్మం సూర్య బ్యూరో: ధర్మో రక్షితః రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే అది మనలని కాపాడుతుంది . లోక కళ్యాణం కోసమే రాక్షసవదన జరిగింది . మహా ఋషులు , గురువులు ధర్మం మార్గంలో నడిచారు కాబట్టే ధర్మం రక్షించబడుతుంది . అన్ని శక్తుల కంటే స్త్రీ శక్తి మహా గొప్పది . ముగ్గురు అమ్మలు కలిగినదే శక్తి త్రిశ్యులశక్తి . ఎన్నో జన్మల పుణ్యంమే స్త్రీ జన్మ . అలాంటి స్త్రీ జన్మ లభించడం అంటే స్త్రీలంతా అదృష్టంగా భావించాలి . విశ్వ హిందూ పరిషత్ – బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహిళ ల త్రిశూల దీక్షకు సుమారుగా 600 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారు . 500 సంవత్సరాల తర్వాతకి రామాలయం నిర్మాణంలో రాముడు వచ్చాడు . ఆ తర్వాతకి మన ఇంటికి అక్షింతలు వచ్చాయి . ఇప్పుడు త్రిశూలం మన చేతికి వచ్చింది . మన ఊరు , పల్లె , గ్రామం రామరాజం అయ్యింది . రాముడు చేతిలో ధనుష్ , కృష్ణుని చేతిలో విష్ణు చక్రం , భజరంగ దళ కార్యకర్త చేతిలో త్రిశూలం . రాముడు కృష్ణుడు నడుస్తున్న బాటలోనే మనం నడుస్తున్నాం . ఆయుధం లేకుండా ఎవరు ధర్మాన్ని కాపాడలేరు . కృష్ణుడు ధర్మక్షేత్రంలో కురుక్షేత్రంలో యుద్ధం నడిపించాడు . సాక్షాత్తు రాముడు లంకలో యుద్ధం చేసి రావణాసుని మట్టు పెట్టి వచ్చాడు . ధర్మాన్ని రక్షించడానికి ఆయుధం వాడాలి . ధర్మస్థాపన కోసమే మనందరం త్రిశూల దీక్షను తీసుకున్నాం . మూగ జీవులను హింసించడం , చంపడం మరియు దేవాలయ భూములను ఆక్రమించుకోవడం , ఆడపిల్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటివి మన దృష్టికి వస్తే సహించాల్సిన అవసరం లేదు పోరాడుదాం వాటిని రక్షించుకుందాం . గంగా మాతను కలుష్యం చేస్తున్నారు శుద్ధి చేయాల్సిన అవసరం మనకుంది . సర్వశక్తివమైన పరమేశ్వరుని , శ్రీరాముని , శ్రీ కృష్ణుని , వీర హనుమాన్ ను స్మరించి కుంటూ మన పవిత్ర హిందూ ధర్మాన్ని , సంస్కృతిని , భూ మాతను , గోమాతను రక్షించుకుంటూ నిత్యం కాపాడుకుందాం . ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ జిల్లా కార్యదర్శి , బోనాల రామకృష్ణ జిల్లా అద్యక్షులు , నేరెళ్ళ శ్రీనివాస్ జిల్లా కార్యద్యక్షులు , బాలాజి ఖమ్మం విభాగ్ మహిళ కార్యదర్శి నాగమణి , హైమవతి , భవ్య , స్వప్న , ఉమ , పద్మావతి తదితరులు పాల్గొన్నారు .



# మేకల చోరీపై కేసు నమోదు...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 25 )కారేపల్లి మండలం ఫైల్తండాలో మేకల చోరీ విషయమై ఆదివారం సింగరేణి పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల కథనం ప్రకారం... ఫైల్తండాకు చెందిన అజ్మీర తారాచంద్ మేకల దొడ్డిలో ఈనెల23వ తేది రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి నాల్గు మేకలను ఎత్తుకెళ్ళినారు. ఈ విషయమై బాధితుడు తారాచంద్ ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోటమైసమ్మ ఆలయ ఉద్యోగి మోహన్‌కు ఉత్తమ పురష్కారం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 25) సింగరేణి మండలంలోని శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయ ఉద్యోగి మూడు మోహన్‌కు ఉత్తమ పురష్కారం లభించింది.మేడారం సమ్మక్కాసారలమ్మ జాతరలో ఆలయం ఇంచార్జ్ గా విధులు నిర్వర్తించిన మూడు మోహన్ అత్యుత్తమ సేవలందించారు.జాతరకు ముఖ్యమంత్రి,గవర్నర్, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పర్యటించిన సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి సాదరంగా స్వాగతం ఫలికి ఏర్పాటు చేసిన మూడు మోహన్ సేవలను దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు గుర్తించి ఉత్తమ సేవా పురష్కారంను అందించారు. దేవదాయశాఖ కమీషనర్ నుండి ప్రసంశ పత్రాన్ని అందుకున్నారు. కోటమైసమ్మతల్లి ఆలయం ఉద్యోగికి ఉత్తమ పురష్కారం రావటం పట్ల ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ పట్టాభి రామారావు, ఈవో వేణుగోపాలాచార్యులు,ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మలు అభినందించారు

# అంకిత భావానికి దక్కిన గౌరవం

**ఐజేయు నేత రాంనారాయణ**
**మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్లో అభినందన కార్యక్రమం**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) :** మీడియా అకాడమీ ఛైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డి కి ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజల హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రజాపక్షం సంపాదకులు కలివికోలను శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ, సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజం శ్రీనివాసరెడ్డికి ప్రతి సందర్భంలోను అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాంనారాయణ గుర్తు చేశారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నైపుణ్య శిక్షణ తదితర విషయాలలో ఈ ప్రభుత్వం మరింత చేరువ కావాలని అందుకు ప్రెస్ అకాడమీ దోహదపడాలని రాంనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎన్. వెంకట్రావు. ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెడుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వై. మాధవరావు, మోహినుద్దీన్, నామ పురుషోత్తం, మేడి రమేష్, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, గణేష్, సుధాకర్, సత్యనారాయణ, మధులత, డిపిఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని నాకు కేటాయించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను**

**విలేకరుల సమావేశంలో పిసిసి కార్యనిర్వక అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని తనకు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరనున్నట్లు పిసిసి కార్యనిర్హా అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటి చేయడం కోసం అధిష్టానానికి విన్నవించుకోవడం జరిగిందన్నారు.రాహుల్ , రేవంత్ నాకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఇతర రాజకీయ పార్టీలకు మేనిఫెస్టో విలువ తెలియదని, బిజేపి – బిఆర్ఎస్ కు మేనిఫెస్టో అంటే మోసం చేసే వ్యాఖ్యలుగా బిజేపి హామీలు జుమ్లగా మిగిలిపోయాయనీ విమర్శించారు. బిఆర్ఎస్ హామీలు కుటుంబం మొత్తం కలిసి దోచుకోవడానికి పనికొచ్చాయని విమర్శించారు.భావి భారత ప్రధాని రాహుల్ చెప్పినట్లుగా బిజేపి బీ టీమ్ గా బిఆర్ఎస్ పని చేస్తుందని,అంతర్గతంగా లేదా బాహాటంగా బిజేపి , బిఆర్ఎస్ కలవాలని చూస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణ తల్లి సోనియమ్మ ద్వారా ప్రకటించిన హామీలను నెరవేరుస్తామని, వంద రోజుల లోపు అన్ని అమలు చేస్తామన్నారు.హామీలే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రతి పని చేస్తామన్నారు.విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రం విస్మరించిందనీ మహబూబ్ బాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని విస్మరించి,సింగరేణి ప్రైవేటి కర్ణ చేస్తామని అంటున్నారని విమర్శించారు. సీతా రామ ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కృషి చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం నుంచి నిలబడే అభ్యర్థి 5 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ ఖిల్లా అని స్పష్టం చేశారు.తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలవబోతున్నామని తెలిపారు.భారత్ జోడో యాత్ర కంటే భారత్ న్యాయ్ యాత్రకు ఎక్కువ స్పందన వస్తుంది. పార్లమెంటు లో ఇండియా కూటమి జెండా రెపరెపలాడనుందని పేర్కొన్నారు.ఫార్మ్ హౌస్ ముఖ్యమంత్రిని చూసిన తెలంగాణ ప్రజలు .. నిర్విరామంగా పని చేసే ముఖ్యమంత్రిని కాంగ్రెస్ ద్వారా చేస్తున్నారు.రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండనుంది. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు టి పి సి సి సెక్రటరీ ఏ.వి.%వఎ% సత్యనారాయణ, హైదరాబాద్ కార్పొరేటర్ భానుప్రసాద్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చికెన్ సిండికేట్ దందా..

**అక్కడవాళ్లు చెప్పిందే ధర**





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మటన్ కొనే స్తోమత లేదు.. అలా అని చికెన్ షాప్ కు వెళ్తే చికెన్ ధర కొండెక్కి కూర్చుంది. చికెన్ ధర పక్కనున్న మండలంలో ఒక మాదిరిగా ఉంటే ఇక్కడ మాత్రం మరో మాదిరిగా ఉంటుంది. ఇక్కడ చికెన్ కొనాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఒక కిలో పై దాదాపు 30 నుంచి 40 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రజలను చికెన్ వ్యాపారులుఇంత దోచుకుంటున్నా ఎవరు పట్టించుకోరేం? ఈ చికెన్ దందా ఎవరికి కనిపించడం లేదా? చికెన్ సిండికేట్ ధరల నుంచి ఏజెన్సీ ప్రజలను కాపాడే అధికారులే లేరా? ఏజెన్సీ ప్రాంతంలో చికెన్ సిండికేట్ దందాపై సూర్య ప్రత్యేక కథనం. ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రం నిత్యం ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇక్కడే అమాయకపు ఏజెన్సీ ప్రజలు అమాయకత్వాన్ని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.ప్రతి కుటుంబంలో వారంలో ఒకటి లేదా రెండు సార్లు చికెన్ కూర తినడం సహజంగా జరుగుతుంది. చికెన్ కొనుగోలు చేసే విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక విధానాన్ని పాటిస్తారు. అది ఏమిటంటే వార్త పత్రికల్లో వచ్చే చికెన్ రేట్ ఏ విధంగా ఉంటుందో అదే రేటు ప్రకారం షాప్స్ లో చికెన్ ప్రజలకు అందించాలి. చాలామంది ప్రజలు నగర ప్రాంతాలలో చికెన్ కొనడానికి వెళ్తే వారు అడిగే ముందుమాట ఈరోజు చికెన్ ధర ఎంత ఉంది అని. ఏన్కూర్ లో మాత్రం చికెన్ ధర రోజు ఒకే విధంగా ఉంటుంది అది కూడా 240కి పై మాటే. ఏదో సూపర్ మార్కెట్లోకి వెళ్తే వస్తువు ద్వారా ఫిక్స్ గా ఉన్నట్టు ఏన్కూర్ లో చికెన్ ధర ఒకే రేటు పిక్స్ 240 రూపాయలు. ఇక్కడి వ్యాపారులకు మాత్రం పేపర్ రేట్లతో సంబంధం లేదు. వారు నిర్ణయించిన ధర ప్రకారమే ఇక్కడ ప్రజలు చికెన్ కొనుక్కోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ వ్యాపారులు మాత్రం కోళ్ల ఫామ్ లో నుంచి కోళ్లను కొనుగోలు చేసేటప్పుడు మాత్రం వ్యాపారులకు పేపర్లో ధర వర్తిస్తుంది. కానీ అమ్మేటప్పుడు మాత్రం పేపర్ ధర వర్తించదు. ఇదే ఇక్కడ విచిత్రం.ఇంకా అర్థమయ్యే రీతిలో చెప్పుకోవాలంటే ఈరోజు పేపర్ ధర ఉదాహరణకి 180 రూపాయలు ఉన్నా వ్యాపారస్తులు మాత్రం రూ.240కి అమ్ముతారు. మరుసటి రోజు పేపర్ ధర రూ.150 రూపాయలు ఉన్నా కూడా 240కే అమ్ముతూ ఉంటారు. అంటే ఒక కిలోపై ఇక్కడున్నా వ్యాపారులు సుమారుగా 30 నుంచి 40 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ చికెన్ దందాపై స్పందించే నాథుడు లేడు.. అడిగేవారు అంతకన్నా లేరు. ప్రభుత్వ అధికారులకు ఇలాంటి విషయాలు అవసరమే లేదు. అవసరం ఉన్నా ఎవరు పట్టించుకోరు. ఎందుకంటే మోసపోయేది సామాన్య ఏజెన్సీ ప్రజలే. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు కు ఘన స్వాగతం







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు తొలిసారిగా గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యాలయానికి వచ్చిన సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఏలూరి శ్రీనివాసరావు నివాసము నుండి బాణ సంచా కాల్చుతూ,భారీ ఊరేగింపు తో ర్యాలీగా బయలుదేరి జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశం లో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ,యావత్ తెలంగాణ లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీ పడకుండా కృషి చేస్తానని,తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి శేషు ప్రసాద్,టి.ఎన్.జీ. ఓ నాయకులు కొణిదెల శ్రీనివాస్,గుంటుపల్లి శ్రీనివాస్, డ్రైవర్ల సంఘం హకీమ్,బిక్కు,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు, టి.జీ..ఓ అసోసియేట్ అధ్యక్షులు జీ.రమేష్,వాసిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నయీం పాషా,కనవర్తి వెంకటేశ్వర్లు, ఎన్.వి. కృష్ణా రావు,ఉషశ్రీ సుధారాణి, సంజయ్,హరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# న్యాయవ్యవస్థలో రాజకీయ జోక్యం రాజ్యాంగ మూలాలను దెబ్బతీస్తాయి

- ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థ పై సెమినార్
-పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి బి చంద్రకుమార్




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ప్రస్తుత సమాజంలో రాజకీయ వ్యవస్థలు న్యాయ వ్యవస్థను, రాజ్యాంగ మూలాలను దెబ్బతీస్తున్నాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి బి చంద్రకుమార్ ఉద్ఘాటించారు. ఖమ్మంలో మేకల భాస్కర్ ప్రాంగణంలో జరిగిన సెమినార్లో ఐఏఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉదయ భాస్కర్ రావు, పట్టాభిల అధ్యక్షతన జరిగిన న్యాయవ్యవస్థపై రాజకీయ పరిణామాలు అనే అంశంపై జరిగిన సెమినార్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. న్యాయమూర్తుల నియామకంలోనూ, ఎన్నికల కమిషన్ నియామకంలోనూ కేంద్ర ప్రభుత్వ జోక్యాల వల్ల న్యాయవ్యవస్థ ,ఎన్నికల వ్యవస్థ భ్రష్టపడుతున్నాయని తద్వారా రాజ్యాంగ మూలాలకే ప్రమాదకరంగా మారుతున్నారని హెచ్చరించారు. న్యాయవ్యవస్థలో పాలకుల కనుకూలంగా పార్లమెంటులో చట్టాలు చేసి పేదవాడికి న్యాయం అందరిని ద్రాక్షగా చేస్తున్నారని, ఎన్నికల వ్యవస్థలో ఎన్నికల ప్రధాన కమిషనర్ ని నియమించే నిబంధన ప్రకారం నియమిస్తే బాధ్యతాయుతమైన పారదర్శకమైన ప్రభుత్వాలు ఏర్పడతాయన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ గా గతంలో పనిచేసిన శేషం లాంటి ఎన్నికల కమిషనర్లు రానంతవరకు రాను రాను ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదని హెచ్చరించారు. న్యాయవ్యవస్థలో తీర్పుల్లో జరుగుతున్న జాప్యానికి జనాభాకు తగ్గట్టుగా న్యాయస్థానాలు లేకపోవడం, న్యాయస్థానాల్లో సిబ్బంది కొరత, న్యాయమూర్తుల కొరతతో ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో వైఫల్యం జరుగుతుందని పేర్కొన్నారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ 10వేలు గౌరవభృతి అందించి, ఉచిత న్యాయ సేవ కేంద్రాల్లో జూనియర్ న్యాయవాదుల సేవలను వినియోగించుకొని, రాజీ కాదగిన కేసులు అన్నింటినిలో కూడా ప్రజల్లో చైతన్యాన్ని



తీసుకువచ్చి కేసుల సంఖ్యను లక్షల్లో తగ్గించవచ్చని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు .చాలా కేసుల్లో తీర్పులు రావడానికి చాలా కాలం పడుతుందని దీనికి ప్రభుత్వాలే కారణమని ఒక ఒక ఉద్యోగి తనకు జరిగిన అన్యాయం పై కోర్టుకు వెళ్తే ప్రభుత్వాలు అప్పీళ్ళు మీద ఆపీల్ వేసి లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నారని అన్నారు. ఆ ఉద్యోగికిచ్చే నష్టపరిహారాన్ని మించి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థలో మార్పు రావాలంటే, రాజ్యాంగ పరిరక్షణ జరగాలంటే న్యాయవ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండకూడదని దీనిపై ఆలోచించాల్సిన విషయం ఉన్నదని అన్నారు. సెమినార్ అనంతరం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) మహాసభను ఖమ్మంలో మేకల భాస్కర్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోట్ల మాధవరావు, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ,తెలంగాణ రాష్ట్రంలో న్యాయమూర్తుల కొరత ,న్యాయ సిబ్బంది కొరత అనే అంశాలపై ప్రసంగించారు .జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ 15 వేలు గౌరవ వేతనం చేయాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో న్యాయ శిక్షణ అందించాలని, అలాగే 41 సి ఆర్‌పిసిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో ఐఏఎల్ జిల్లా నాయకులు ఓరుగంటి శేషగిరి రావు, అమర్చంద్ రామాంజనేయులు ,రంజిత్, శివరామకృష్ణ ,మునిగడప వెంకటేశ్వర్లు, కోటంరాజు మనుబోతుల సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, భాగం మాధవరావు, ముత్యాల కిరణ్ ,చంద్ర నరేంద్ర కుమార్. లక్కినేనీ దుర్గారావు ,ఉప్పు శెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**-ఐఏఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

జిల్లా అధ్యక్షుడిగా సుంకర సత్యనారాయణ, (ఎల్లందు), ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు (కొత్తగూడెం )పేరాల వెంకటేశ్వర్లు (భద్రాచలం) 'ప్రధాన కార్యదర్శిగా భాగం మాధవరావు (కొత్తగూడెం), సహాయ కార్యదర్శులుగా ఉప్పు శెట్టి సునీల్( కొత్తగూడెం), డి సుమంత్( కొత్తగూడెం), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆది నారాయణ (భద్రాచలం )మహిళా కార్యదర్శిగా తరుణి (భద్రాచలం) సహాయం మహిళా కార్యదర్శిగా అనంతుల సంధ్యారాణి యాస మౌనిక ,12 మంది జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సమన్వయకర్తలుగా ఎలమెలు ఉదయ భాస్కరరావు మునిగడప వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# 93 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం..



– ప్రయాణికులను ఆకర్షిస్తున్న బ్రిడ్జి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ శాంతినగర్ గ్రామ శివారులో 93 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి రైల్వే, ఆర్‌అండ్‌బి అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. సత్తుపల్లి నుండి కొత్తగూడెం బొగ్గు తరలించేందుకు రైల్వే ట్రాక్ ఏర్పాటు చేశారు. ఈ రైల్వే లైన్ లో భాగంగా విజయవాడ చత్తిస్గడ్ జాతీయ రహదారి గుండా వెళుతుండగా శాంతినగర్ గ్రామ శివారులోని అర్ధ చంద్రాకారంలో అతి సుందరంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేశారు. ఆకాశంలోని చంద్రుడు అర్ధచంద్రాకారంలో ఉన్నప్పుడు అందరూ మంచి జరుగుతుందని నెలవంకను చూడటం ఆనవాయితీ ఆ అర్ధ చంద్రకరం పోలినట్టు అధికారులు బ్రిడ్జి ఉండటంతో . ఆ జాతీయ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు రైల్వే బ్రిడ్జి పై సెల్ఫీలు దిగుతూ ప్రయాణికులను ఆకర్షిస్తుంది. గతంలో బొగ్గుని రవాణా చేసేందుకు పెద్ద పెద్ద టిప్పర్లను వినియోగించేవారు, ఆ వాహనాల వల్ల ఎన్నో ప్రాణాలు బలి అవటంతో చివరకు నూతన రైల్వే లైన్ ట్రాక్ ఏర్పాటు చేసి గూడ్స్ రైలు ద్వారా బొగ్గుని రవాణా చేయడంతో ఆ రహదారి పక్కనుండే గ్రామాల ప్రజలు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా బ్రిడ్జి నిర్మాణంలో డబ్బులు మిగలడంతో ఆ నిధులతో శాంతినగర్ నుండి రంగాపురం క్రాస్ రోడ్డు వరకు 3.2 కిలోమీటర్ల డబల్ రోడ్డును విశాలంగా నిర్మించడంతో వాహనదారులు సుఖంగా ప్రయాణం చేస్తున్నారు. సోమవారం నాడు అధికారికంగా బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని ముహూర్తం ఖరారు చేయడంతో ఆ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రైల్వే అధికారులు, పలువురు ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



–పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల దంపతులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాత పాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గత నాలుగు రోజులుగా ఘనంగా జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. నాల్గవ రోజు ఆదివారం దేవాలయం ప్రధాన పూజారి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాతం, ఆరాధన, ఆవహిత దేవత హెూమములు, చక్రస్నానం, పూర్ణాహుతి, కుంభధ్వసన, అంకురారోపణము, కుంభప్రోక్షణ, స్వామి వారికి పవళింపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు, మహిళలు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. చివరి రోజు పూజల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారు సుజాత, పుప్పాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ శాఖలో నామినేటెడ్ పదవి ఇవ్వండి

– 45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డాను

– ఎండి ఇబ్రహీం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, 40 ఏళ్లుగా కాంగ్రెస్ అభిమానిని, మైనార్టీ విభాగంలో ఏదైనా ఒక నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం అధిష్టాన వర్గానికి విన్నవించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉంటూ అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముస్లిం మైనారిటీ మీ అయినా నేను పార్టీలో చురుకు గా పనిచేస్తున్నానని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే ను కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

– అక్రమ ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

– ఎస్ఐ రమణారెడ్డి



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఎటువంటి అనుమతులు బిల్లులు లేకుండా లారీలో ఇసుకను సాటివారిగూడెంలో ట్రాక్టర్ల నుంచి ముర్రేడువాగులో తీసుకువచ్చి బయట డంపు చేసిన ఇసుకను జెసిబి ద్వారా లోడ్ చేసి తరలిస్తుండగా చాతకొండ వద్ద వద్ద పోలీసులు లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక మట్టి అక్రమ రవాణా చేస్తే తనకు సమాచారం ఇవ్వాలని వివరాలు తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

**– బిజెపి పార్టీ విజయ సంకల్ప యాత్ర సభలో చతిస్గడ్ సీఎం విష్ణు దేవ్ సాయి ..**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )– గిరిజనులకు బిజెపి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి, గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోది దేనని చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి అన్నారు. బిజెపి పార్టీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా భద్రాచలం విచ్చేసిన నేపథ్యంలో భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడి నుండి బయలుదేరిన సి ఎం, భద్రాచలం చర్ల రోడ్డులో ఉన్న మార్కెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బిజెపి విజయ సంకల్ప యాత్ర సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2004 నుండి 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడమే తప్ప ప్రజా అభివృద్ధి ఎక్కడ చేసిందని ఆయన ఘాటుగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ గిరిజనులకు అత్యున్నత స ముచిత స్థానంకల్పించిన, సంగతిని ఆయన గుర్తు చేశారు. గిరిజన మహిళ అయిన ద్రౌపతి మూర్మ్ ను రాష్ట్రపతిగా నియమించి గిరిజనుల పక్షపాతిగా నిలిచిన గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గిరిజన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ముద్ర ,జన్ ధన్, వైకుంఠధామం, ఉజ్వల జ్యోతి, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి దేశంలో రాష్ట్రాలు, జిల్లాలలో, గ్రామాలలో అమలు చేసి దేశాన్ని అభివృద్ధి వైపు నరేంద్ర మోడీ అన్నారు.. కనుక దేశ ప్రజలు మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పటుకు ప్రజలు ఇష్టపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.. తెలంగాణలో ఉన్న 17 పార్లమెంటు స్థానాలు గెలిపించి మోడీకి బహుమతిగా ఇద్దామని, పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. మహబూబాద్ మానుకోట పార్లమెంటు స్థానము, ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు..అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా బాసిల్లిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వము అభివృద్ధి చేయకుండా విస్మరిస్తే బిజెపి ప్రభుత్వం 47 కోట్లు నిధులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. భద్రాచల పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో మరో అయోధ్యగా నిర్మించడానికి మోడీ ప్రభుత్వం సముచితముగా ఉన్నదని,తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అధికారం చేపట్టిన తర్వాత కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే ఇస్తామని అంటున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు, ఆరు గ్యారెంటీలు ఇచ్చేది లేదని ఎమ్మెల్యే విమర్శించారు. అలాగే రామాయణం సర్క్యూట్ భద్రాద్రిని చేర్చనున్నారని భద్రాచలం ప్రాంతం సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రం అభివృద్ధి కావాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని గంట పద%శీ%గా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , ధర్మారావు కాకతీయ సామ్రాజ్య వారసులు కమల్ చంద్ బంజ్ దేవ్, సన్నీఉదయ్ ప్రతాప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ రాష్ట్ర నేత కుంజ ధర్మారావు పాల్గొన్నారు.

# అధిక రేట్లకు మద్యం అమ్ముతున్న వైన్‌షాప్ సీజ్



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఖమ్మం స్పెషల్ స్క్వాడ్ మండలంలోని బెల్ట్ షాపులలో ఆదివారం తనిఖీలు చేశారు. భాస్కర్ బెల్ట్ షాప్‌లో అధిక రేట్లకు మద్యం విక్రయిస్తుండగా పట్టుబడిన మద్యమును స్కాన్ చేయగా పల్లవి వైన్ షాప్ అని చూపియ్యగా ఎక్సైజ్ శాఖ వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అట్టి వైన్ షాపును సీజ్ చేశారు.

## దొడ్డి కొమురయ్య సినిమా డైరెక్టర్ ను సన్మానించిన బీసీ సంఘం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెంలోని సూర్యోదయ స్కూల్ ఏరియాలో జరిగిన దొడ్డి కొమరయ్య సినిమా సంబంధించిన సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కించడం అభినందనీయమన్నారు. ఈ దేశంలో భూ పోరాటం అనేది భూ సమస్య అనేది ఎప్పుడూ ఉంటుందని, అసలు ఈ భూమిపై హక్కు ప్రభుత్వానికి తప్ప ప్రజలకి ఉండకూడదని ఓ సంపద అంతా ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడుకి హక్కు ఉండాలని, ఈ భూమిని ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకొని ప్రజలకు కావలసిన ఆహార దినుసులను వ్యవసాయాలను నూతన ఒరవడిలో చేపట్టే విధంగా ప్రణాళికలు రచించాలన్నారు. ప్రజలు నివసించడానికి కావలసిన భూమిని కేటాయించాలని అలాగే పెట్టే పరిశ్రమలను కావలసిన అవసరాలన్నిటిని ప్రభుత్వ ఆధీనంలోనే జరగాలని పైవిధంగా మార్పు రావాలని ప్రజలందరూ డిమాండ్ చేయాలని తెలియజేశారు. అనంతరం బీసీ సంఘం నాయకులు భూపతి, శ్రీనివాస్, బండి రాజుగౌడ్, దుడల బుచ్చయ్య, నాగమణి, ఉప్పునపల్లి కాశయ్య, రామాచారి, బీసీ కుల సంఘాల జిల్లా మండల పట్టణ నాయకులు దాదాపు 100 మంది పాల్గొని దొడ్డి కొమురయ్య సినిమా డైరెక్టర్గా వ్యవహరిస్తున్న సేనాపతిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఒక్కొక్కరుగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా బహుజనుల బతుకు పోరాటంగా తెలుసుకోవాలని అలాగే ఈ సినిమా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా అందరం పాటు పడతామని తెలియజేశారు.

## కనగాలను పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోనీ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములును కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం పరామర్శించారు.

# ఏప్రిల్ 4న గుట్టపై శ్రీనివాస కళ్యాణం

**– కళ్యాణ శుభ పత్రికను ఆవిష్కరించిన డాక్టర్ బిక్కసాని**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణంలో శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఏప్రియల్ 03 నుండి 06 వరకు జరుగు వార్షిక కళ్యాణంలో భాగంగా ఏప్రియల్ 04 న జరుగు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ విశేషాన్ని భక్తజన కోటి అందరికి తెలియపర్చుటకు స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభపత్రికను ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, సహాయ అర్చకులు ఫణిరాజచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి ముఖ్య అతిధిగా పాల్వంచ మండల తహశీల్దార్ వివేక్, పాల్వంచ పుర ప్రముఖులు, డాఎం బిక్కసాని సుధాకర్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి గౌరవ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరావు, అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, సమన్వయకర్త ఊకె భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, కోశాధికారి తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షులు పిట్టా లక్ష్మిరెడ్డి, బండి నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏటుకూరి నరేష్, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, సలహా మండలి సభ్యులు వంకదారు నర్సింహాకుమార్, వేమూరి వేంకటేశ్వరరావు, మిట్టపల్లి నర్సింహరావు, కిలారు పురోషోత్తం గారు, శాకమూరి వేంకటేశ్వరరావు, సువ్వారపు వేంకటేశ్వరరావు, సిలుమోజు రాజ సురేంద్రచారి, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, చనుమోలు శ్రీనివాసరావు, గడ్డం వెంకటనారాయణ, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ పిల్లల ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణ పరిధిలోని సందీప్ పిల్లల హాస్పిటల్‌లో డాక్టర్ కంభంపాటి రంగారావు కుమారుడు ప్రముఖ కన్సల్టెంట్ కార్డియా లాజిస్ట్ డాక్టర్ సందీప్ కంభంపాటి (బి.పి, గుండె సంబంధిత నిపుణులు) వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ మెడికేర్ హాస్పిటల్, కొత్తగూడెం వాసవి క్లబ్‌వారిచే ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కాన్సల్టేషన్లో ఈసిజి, 2డి ఈసిహెచ్ఓ, డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా చూడబడినది. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ కి, డాక్టర్ రంగారావుకి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ కొత్తగూడెం సభ్యులు, వాసవిక్లబ్ వనితా విజయం కొత్తగూడెం సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమం



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేవాలయ ప్రాంగణములో గల కళావేదికపై హైద్రాబాద్‌కు చెందిన నాగరాణి “శివలీలలు” హరికథాను వినిపించారు. వీరు వినిపించిన హరికథా భక్తులను ఎంతగానో అలరించింది.